

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను

రెగ్యులర్ చేయాల్సిందే..!

పట్టభద్రులు పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్న వారందరని ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెగ్యులర్ చేయాలని గ్రాడ్యుయేట్ యం ఎల్ సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ప్రచారం చివరి రోజు కావడంతో ఆయన నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులను కలిసి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో కాంట్రాక్టు ఉద్యోగులకు హామీ ఇచ్చారన్నారు. ఆ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రూ.12,500 జీతంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధి నిర్వహణలో భాగస్వాము లౌతున్నారన్నారు. పెరిగిన ధరలతో ఒక కుటుంబం రోజుకు రూ.400 జీతం తో గడపడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. సాధారణంగా ఎక్కడైనా ఉద్యోగులకు ప్రమోషన్ వస్తె జీతం పెరుగుతుంది. కానీ విద్యుత్తు శాఖలో రూ15,000 జీతం తీసుకొనే వాచ్ మన్ కు షిఫ్ట్ ఆపరేటర్ గా ప్రమోషన్ ఇచ్చి రూ.13,500 ఇవ్వడం గర్హనీయం అన్నారు. తాను అధికారంలోకి వస్తేనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అయిన కరెంట్ బిల్ రీడర్ లకు పీస్ రేట్ విధానం రద్దు చేసి,నెలకు జీతం ఇస్తామని హామీ ఇచ్చారు. ఆచరణలో శూన్యమన్నారు. అనేకమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు గత 20,15,10 సం నుండి పని చేస్తున్నారు. ఎప్పుడు రెగ్యులర్ చేస్తారా అని ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం తాను తప్పక కృషి చేస్తాను గ్రాడ్యుయేట్లు అందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నట్లు ప్రకటించారు.

మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజా సమస్యలపై పోరాడేవారిని గెలిపించాలి

నగరంలోని 28. వ డివిజన్లలో న్యూ మిల్రీ కాలనీ. పోస్టల్ కాలనీ. జడ్పీ కాలనీ.ఎకె నగర్ తదితర ప్రాంతాల్లో పిడిఎఫ్ అభ్యర్థుల విజయం కోరుతూ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్ సిఐటియు జిల్లా నాయకులు బత్తల కృష్ణయ్య. రూరల్ సిఐటియు అధ్యక్షులు. కొండాప్రసాద్. భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ అధ్యక్షులు ఎస్కే ఖలీల్. రూరల్ సిఐటియు నాయకులు అంజిరెడ్డి .కె. కృష్ణమూర్తి. సిఐటి యు నాయకులు వెంకటేశ్వర్లు. ఏసి. మార్కెట్ ముఠా యూనియన్ కార్మికులు 30 మంది పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న నాయకులు

ఎంఎల్‌సి పోలింగ్‌కు సర్వం సిద్ధం..!

రేపు ఉదయం 8 నుంచి 4 గంటల వరకు పోలింగ్ - ముగిసిన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు ఉదయం 8నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 16వతేదీ చిత్తూరులోని వివిఎస్ లా కాలేజీలో ఉపాధ్యాయుల ఓట్ల లెక్కింపు, ఆర్‌విఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో పట్టభ ద్రుల ఓట్ల లెక్కింపు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు-చిత్తూరులలో పట్టభద్రుల ఓటర్లు 3,81,181 మంది.. పురుషులు 2,45,866 మంది, మహిళలు : 1,35,284 మంది ఉన్నారు. నియోజకవర్గాల పరిధిలో ,పోలింగ్ కేంద్రాలు 453. ఏర్పాటు చేశారు. మూడు జిల్లాలో ఉపాధ్యాయుల ఓటర్లు మొత్తం 27,694 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 16,825మంది, మహిళలు : 10,868 మంది ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు 176 ఏర్పాటు చేశారు. మూడు జిల్లాల పరిధిలో 255 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్లు 17 ఉన్నాయి. బ్యాలెట్ బాక్సులు 2596 ఏర్పాలు చేశారు. పోలింగ్ నిర్వహణకు 2180 మంది (పిఒలు,ఎపిఒలు, ఒపిఒలు) నియమించారు. మొత్తం 57 సెక్టర్లు పరిధిలో 78 రూట్లు ఉన్నాయి. మూడు జిల్లా పరిధిలో 96 శాతం ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 16న పట్టభద్రుల ఓట్ల లెక్కింపు చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం, ఎస్‌విసెట్ (ఆర్‌విఎస్ ఇంజినీరింగ్ కళాశాల) నిర్వహించనున్నారు. మొత్తం 40 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరులలో ఉపాధ్యాయ ఓటర్లు లెక్కింపు ఈ నెల 16న చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం, ఎస్‌వి సెట్ (ఆర్ వి ఎస్ లా కళాశాల)లో నిర్వహించడానికి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. మొత్తం 14 టేబుల్స్ ఏర్పాటు చేయనున్నారు. శనివారం సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు మూసివేశారు.

ఎన్నికల సామాగ్రి తరలిస్తున్న అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రచారం చేస్తున్న పి బాబురెడ్డి

పిడిఎఫ్ ఎంఎల్‌సి ఉపాధ్యాయ అభ్యర్థి బాబురెడ్డి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు నగరంలోని 16వ డివిజన్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ పార్కు, రాంజీ నగర్, ఆదిత్య నగర్‌లో పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులు పొక్కిరెడ్డి బాపిరెడ్డిని, మేగడ వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపిం చాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పిడిఎఫ్ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి, ఎంఎల్‌సి ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు, ప్రజాసంఘాల నాయకులు కత్తి శ్రీనివాసులు, కాయం శ్రీనివాసులు, పెట్ల సూర్యనారాయణ, అల్లం పాటు శ్రీనివాస్ రెడ్డి, సంపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ'లో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు :పాతికేళ్లుగా ఆయాసం, స్వరపేటిక అనారోగ్య సమస్యలతో బాధప డుతున్న ఓ మహిళకు నారాయణ వైద్యశాల డాక్టర్లు అరుదన శస్త్రచికిత్స చేశారు. శనివారం నారాయణ వైద్యశాలలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఇఎన్‌టి వైద్యనిపుణులు జి.రమేష్‌బాబు మాట్లాడుతూ 25 ఏళ్లుగా మందులు మింగుతూ తాత్కాలికంగా ఉపశమనం లభిస్తుండేదన్నారు. అయితే ఆ మందులు సైతం పనిచేయకపోవడంతో 43 ఏళ్ల వయస్సుకలిగినఆమె ఆయాసం, స్వరపేటిక అనారోగ్య సమస్యతో వైద్యచికిత్సల నిమిత్తం నారాయణ వైద్యశాలకు వచ్చారన్నారు. ఆ మహిళకు వైద్యపరీక్షలు నిర్వహించగా థైరాయిడ్ గ్రంధి వాచి ఉండటం.. ఊపిరితిత్తుల మధ్య ఉండే ఉదరపు ఎముక వెనుక భాగం వరకు థైరాయిడ్ గడ్డ పెరిగి ఉండటాన్ని గుర్తించామన్నారు. ఈ కారణంగానే ఆయాసం, స్వరపేటిక అనారోగ్య సమస్యతో బాదపడుతున్నట్లు నిర్ధారణ అయిందన్నారు. ఈ సమస్యను ఈఎన్‌టి విభాగాధిపతి డాక్టర్ ఎస్.జనార్ధన్ దృష్టికి తీసుకెళ్లి ఆయన సూచన మేరకు వైద్యశాలలోని కార్డియోథోరాసిక్ డాక్టర్ టి.ఆర్ ద్వారకానాథ్ , అసిస్టెంట్ ప్రొఫసర్ డి.ఇంద్రనీల్‌రెడ్డి, అనస్థీషియా వైద్యనిపుణులు డాక్టర్ విజేత సహకారంతో శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. థైరాయిడ్ గడ్డను తొలగించే సమయంలో ఊపిరితిత్తుల మధ్య ఉన్న ఎముకకు ఎటువంటి ప్రమాదం కలగచేయకుండా అధు నాతనమైన పద్ధతిని,పరికరాలను వినియోగించి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.ఈ సమావేశంలో ఇ ఎన్‌టి వైద్యనిపుణులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

సిమెంట్ బల్లలు బహూకరణ

ప్రజాశక్తి -కందుకూరు :స్థానిక టిఆర్‌ఆర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విప్పగుంట మల్లికార్జున్‌రావు నాలుగు సిమెంట్ బల్లలను శనివారం బహుకరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ జాతీయ అవార్డు గ్రహీత విప్పగుంట మల్లికార్జున్ రావు ఎప్పటి నుంచో కళాశాల అభివద్ధి కోసం మంచి సలహాలతో పాటు, తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు కళాశాలకు నాలుగు సిమెంట్ బల్లలను అందజేశారని, వారికి కళాశాల తరపున, కళాశాల విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కళాశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారని ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ ఆకాంక్షించారు. నాక్ సాధన కమిటీ సభ్యులు మంచి రాజు మురళీమోహన్ ఐఎంఆర్ సేవలను అభినందించారు.

నేడు భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి -కందుకూరు : నేడు నెల్లూరు నగరంలో చేపడుతున్న నెల్లూరు జిల్లా యాదవ భవన్ భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని కాకుటురు మాజీ సర్పంచ్ కాపులూరి మురార్జి కోరారు. రాజకీయాలకతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల వారు, వ్యాపార, ఉద్యోగ ప్రముఖులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, టిడిపి నేత బీద రవి చంద్ర, నెల్లూరు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొంటారన్నారు.

కె మురార్జి

విరాళం అందజేస్తున్న దృశ్యం

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం కోసం ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో శరవేగంగా నిర్మాణం జరుగుతుంది. భక్తులు తమ వంతు సహాయ సహకారాలు, విరాళాలు విరివిగా అందజేస్తున్నారు. శనివారం పాకల శ్రీనివాసరావు భార్య పావని పునర్నిర్మాణం కోసం రూ.5,116లు విరాళంగా అందజేశారు. యెనిమిరెడ్డి వెంకటరెడ్డి, మంచి రాజు మురళీమోహన్, కోవూరు మాల కొండయ్య పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదం తో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారు నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. శనివారం నలదలపూరు ఎస్‌సి కాలనీకి చెందిన ఇద్దరి వద్ధురాళ్ల కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యం, సరుకులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, దువ్వూరి స్వామి దాసు పాల్గొన్నారు.

గడ్డి వాములు దగ్ధం

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని రాళ్లపాడు గ్రామంలో ఇద్దరి రైతులకు చెందిన రెండు వరిగడ్డివాములు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి దగ్ధమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఒరిగిడ్డివాములకు పెద్ద మంటలు రావడంతో గ్రామస్తులు సమాచారం మేరకు కందుకూరు నుంచి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రాళ్లపాడుకు చెందిన అద్దంకి వెంకయ్య, మాలకొండయ్య అనే రైతులకు 50వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పరిశీలించి నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా కోరుతున్నారు. ఆకతాయిలు కొందరు సిగరెట్టు కాల్చి వరిగడ్డి వామి పై వేసి ఉంటారని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు :

పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబురెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్(9548/2000) నెల్లూరు జిల్లా సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. శని వారం ఆ సంఘం కార్యాల యంలో సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆర్‌టిసి ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసుకొని రిటైర్డ్ ఉద్యోగులుగా 40వేల మందిని విస్మరించిందన్నారు. మెజార్టీ రిటైర్డ్ ఉద్యోగులు ఇపిఎస్95 పెన్షన్ స్కీం ద్వారా నెలకు కనీస పెన్షన్ వెయ్యిరూపాయలు మాత్రమే వస్తుందన్నారు. వృద్ధాప్యంలో రకరకాల జబ్బులతో భార్యా భర్తలు వెయ్యిరూపాయలతో ఎలా బతకాలని ప్రశ్నించారు. ప్రభుత్వం ఓ పెన్షన్ పథకాన్ని రూపొందించిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు నెలకు రూ.10వేలు ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వం ప్రజా ప్రతినిధి దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లామన్నారు. కనీస వృద్ధులకు ఇచ్చే వృద్ధాప్య పింఛన్‌కూడా ఇవ్వడంలేదన్నారు. వృద్ధులపట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నారు. అందుకు ఎంఎల్‌సి ఎన్నికల్లో ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అందరూ పిడిఎఫ్ అభ్యర్థులైన పట్టభద్రుల ఓటును మీగడ వెంకటేశ్వరరెడ్డి, టీచర్ ఓటు పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు ఓటు వేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎంఆర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు శంకరయ్య, రాష్ట్ర నాయకులు సుగుణమ్మ, టిఆర్ సుబ్బయ్య, జిల్లా నాయకులు పెంచలయ్య, రాజయ్య, బివి రమణయ్య, పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు కత్తి శ్రీనివాసులు

16వ డివిజన్‌లో...

నగరంలోని 16వ డివిజన్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ పార్కు , రాంజీ నగర్ ,ఆదిత్య నగర్ లో పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులు పొక్కిరెడ్డి బాపిరెడ్డిని. మేగడ వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు .సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం టౌన్ నాయకులుఆర్ శ్రీనివాసులు, పెట్ల సూర్య నారాయణ ,అల్లం పాటు శ్రీనివాస్ రెడ్డి ,సంపూర్ణమ్మ పాల్గొన్నారు. బాలాజీనగర్ ప్రాంతంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలంటూ ఇంటింటికి ముమ్మర ప్రచారం చేపట్టారు. 26వ డివిజన్ డ్రైవర్స్ కాలనీ నందు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపు కొరకు ప్రచారం చేశారు. సిపిఎం శాఖ కార్యదర్శి కాలేషా.పులిమి. నరసింహారెడ్డి,చాంద్ భాషా. పర్వీనమ్మ .బి. వెంకటేశ్వర్లు, నాని,బి. ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయరూ..!

ప్రజాశక్తి -గుడ్లూరు :రాళ్లపాడు రిజర్వాయర్ కుడి కాలువ కింద సాగుతున్న పత్తిపైరుకు సాగునీరు విడుదల చేయాలని మండలంలోని చెంచు రెడ్డిపాలెం, బసిరెడ్డి పాలెం గ్రామాలకు చెందిన రైతులు కే సాంబయ్య, యాకోబు, నరసారెడ్డి, ఏసోబు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తొలి విడత విడుదల చేసిన సాగునీరు మళ్లీ విడత ఆపివేయడంతో పత్తి పైరు రెండు ముఖం పట్టిందని వారు తెలిపారు. రాళ్లపాడు రిజర్వాయర్ కింద మొత్తం 20 వేల ఎకరాల్లో పత్తి సాగవవుతుందన్నారు. రాళ్లపాడు రిజర్వాయర్లో పుష్కలంగా నీరు ఉన్నదని ఆశతో రైతులు విస్తారంగా పత్తి సాగు చేపట్టారన్నారు. నీటి విడుదల ఆపి వేయడంతో నీటి ఎద్దడి ప్రారంభమైందన్నారు. గుడ్లూరు, పురేటిపల్లి నుంచి రెడ్డి కాలువ వచ్చే నీరు గత వారం నుంచి ఆగిపోయిందన్నారు. పరిస్థితిని గమనించి సాగునీరు విడుదల చేయాలని వారు కోరారు.

విద్యార్థులకు అట్టలు పంపిణీ

వలేటివారిపాలెం : మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల నందు ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలినేనిపాలెం పంచాయతీకి చెందిన స్వతంత్ర వార్డు సభ్యులు ఎండ్లూరి ఆంజనే యులు ఆధ్వర్యంలో పదో తరగతి కి చెందిన 76 మంది, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 114 మందికి ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎండ్లూరి వీరాంజనేయులు పాల్గొన్నారు.

అట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైసిపి నేతలు కాడిదించేశారా..!

- గ్రాడ్యుయేట్ అభ్యర్థిపై ఆగ్రహం
- నేతలకు అందుబాటులోకి రాని వైనం
- ముగిసిన ఎన్నికల ప్రచారం

తూర్పురాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 4 ముగిసింది..హోరా హోరీగా సాగిన ప్రచారం తరువాత నేతలు చావకిందనీరులా ప్రచారం మొదలు పెట్టారు. పిడిఎఫ్ టీచర్ అభ్యర్థి పి.బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ప్రచారంలో ముందుకు దూసుకు పోయారు. ప్రజా సంఘాల నేతలు, ఉపాధ్యాయుల సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. వైసిపి గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి నేతలు, కార్యకర్తలకు అందుబాటులో లేకుండా పోయారని తెలుస్తోంది. ఓటర్లకు నగదు పంపిణీ చేస్తామని చెప్పి పట్టిం చుకోకపోవడంతో ఆపార్టీ నేతలు, కార్యకర్తలు కాడిపడేశారని

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం ముగిసింది. నిన్న, మొన్నటి వరకు తాము గెలుస్తామని, ఎంతైనా ఖర్చుచేస్తామని చెప్పిన వైసిపి నేతలు పోలింగ్ సమయానికి ఆపార్టీ నేతలు, కార్యకర్తలను పట్టించుకోలేదని తెలిసింది. ఓటర్లను కూడా బెదిరింపులకు దిగుతుండడంతో గ్రాడ్యు యేట్ అభ్యర్థి ఎవరికి అందుబాటులో లేకుండా పోయినట్లు సమాచారం. ఎంఎల్‌సి ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. మూడు దఫాలు పిడిఎఫ్ అభ్యర్థులు విజయం సాధిస్తున్న ఇక్కడ నుంచి వైసిపి గెలవాలని ఆపార్టీ అధిష్టానం నేతలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే దొంగ ఓటర్లు చేర్పించడంతో తలము నకలయ్యారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు భారీగా తాయిలాలు ప్రకటించారు. వేల రూపాయలు అందిస్తామని చెప్పి చెన్నయ్, బెంగుళూరు, హైదరాబాద్ ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ద్వార చేర్పించారు. టీచర్ ఎంఎల్‌సికి సంబంధించి ప్రయివేటు టీచర్లకు ఓటు హక్కు కల్పించడంతో పెద్ద ఎత్తున నకిలీ ఓట్లు చేర్పించినట్లు తెలిసింది. నిన్నటి వరకు ఈ రెండు నియోజకవర్గాలు తమవేనని, ఎంతైనా ఖర్చు చేస్తామని ప్రకటిం చారు. ఎంఎల్ఏలు దూకుడుగా వ్యవహరిం చారు. ఓటర్లు చేర్పించడంతోనూ కీలకంగా ఉన్నారు. టీచర్ అభ్యర్థి ప్రయివేటు టీచర్లకు తాయిలాలు ప్రకటించి అందజేశారు. ఓటమి భయంతో ఒక్కో ఓటర్‌కు రూ.5 వేల చొప్పున అందించినట్లు తెలిసింది. కొన్ని చోట్ల పిడిఎఫ్ అభ్యర్థులు,ప్రజా సంఘాల నేతలు అడ్డుకున్నారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థి నగదు పంపిణీ చేస్తారని, బయట ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను వాహనాలు ఏర్పాటు చేసి, రిజర్వేషన్లు చేసి తీసు కొస్తామని వైసిపి నేతలు చెప్పుకొచ్చారు. శుక్రవారానికి కథ మారిపోయింది. ఓటర్లకు నగదు పంపిణీ విషయం తోపాటు, ఖర్చులకు వైసిపి నేతలకు గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఇవ్వనట్లు తెలిసింది. ఎంఎల్ఏలు ఖర్చులు పెట్టుకోవాలని చెప్పడంతో వారంతా మాకెందుకని మౌనంగా ఉంటున్నారు. ఓటర్లకు రూ.500 ఇస్తామని చెప్పడంతో అసలు మాకొద్దంటూ వైసిపి నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అభ్యర్థి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి ఫోన్ కూడా తీసుకోకపోవడంతో నేతలు రగిలిపోతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఓటర్లు తీసుకురావాలని భావించిన స్థానిక నేతలు తమకెందు కంటూ మౌనంగా ఉండిపోయినట్లు తెలిసింది. ఎంఎల్‌సి గ్రాడ్యుయేట్ పోటీ నుంచి వైసిపి నేతలు పక్కకు జరిగినట్లు తెలుస్తోంది. అందరూ మాకెందుకులే అన్నట్లు ఉండిపోయారని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. అక్రమాలకు పాల్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ అభ్యర్థులు కోరుతున్నారు.

ప్రచారం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థుల విజయం కోరుతూ ప్రజా సంఘాలు ప్రచారం

ప్రజాశక్తి -నెల్లూరు

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబు రెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డిలకు మద్దతుగా ఈ ప్రచారం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు, మహిళలకు అండగా నిలిచే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ కార్మికుల నిరుద్యోగుల యువతి యువకుల మహిళల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ముందుండి పని చేస్తారన్నారు. గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్య లను పరిష్కరించే విధంగా అనేక పోరాటాలు చేశారన్నారు. భవిష్యత్తులోనూ ఆయా వర్గాలకు అండగా నిలుస్తారన్నారు. ఈ నేపథ్యంలో పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి, శ్రీనివాసులు ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్ బి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బీపీ నరసింహ, ఐద్వా, నగర కార్యదర్శి పద్మ ,రూరల్ రూరల్ ఐద్వా నాయకులు, శంషాద్, శ్రీహరి ఉన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై ఎస్ఐ విశ్వనాథరెడ్డి శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించకపోవడం, సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసినా, అతివేగంతో వెళ్లినా, వాహనం నడుపుతూ ఫోన్‌లో మాట్లాడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా మండలంలో 11వ తేదీ సాయంత్రం 4గంటల నుండి 14వరకు 144వ సెక్షన్ అమలులో ఉంటుందని, ఓటు హక్కు కలిగిన వారు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి కోరారు. ఎన్నికల సందర్భంగా మండల ప్రజలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ ఆదేశాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా మద్యం షాపులకు సీలు వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు జిల్లా ఎస్‌పి విజయరావు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం ప్రభుత్వ నిబంధన ప్రకారం నాలుగు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులలో ఎలాంటి మద్యం విక్రయాలు జరగకుండా సీల్ వేసినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం ఇళ్లవద్ద అమ్మకాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

'ఆర్ఎస్ఆర్'లో ఎంపికలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బెంగళూరుకు చెందిన ట్యాప్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం తెలియజేసింది. ఇందులో మొత్తం 135 మంది పాల్గొన్నారు. వారిలో రాత పరీక్ష, కోడింగ్ పరీక్ష, మౌఖిక పరీక్ష నిర్వహించారు. వారిలో 14 మందిని ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.వీర నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఎంపికైన విద్యార్థుల్లో ఆర్ఎస్ఆర్ కళాశాల నుంచి 9 మంది విద్యార్థులు, డిబిఎస్ కళాశాల నుంచి 5 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు ట్రైనింగ్ అనంతరం రూ.3.50 లక్షల వేతనంతో ఉద్యోగం ఇవ్వబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి ఆర్ వి రమణారెడ్డి, ఉపాధి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అబ్దుల్ రహీమ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ టిడిపి ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహీం జన్మదిన సందర్భంగా శనివారం కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న "శ్రీ లక్ష్మీ ఫర్నిచర్ షాప్"లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, పామూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి బిసి బాలుర వసతిగృహం నెంబర్ 1, బిసి బాలుర వసతి గృహం నెంబర్ 2లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బిసి బాలుర వసతి గృహం 1 వసతి గృహ సంక్షేమాధికారి అడపాల సాల్మన్ రాజు ప్రియ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కావలి సహాయ బిసి సంక్షేమాధికారి కె.సుధాకర్ హాజరయ్యారు. విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్ బాష మాట్లాడుతూ ఎక్కడ విద్య విరాజిల్లుతుందో అక్కడ అభివృద్ధి తాండ విస్తుందని విద్యార్థులు, ఇష్టపడి కష్టపడి, బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. బిసి బాలుర వసతిగృహం 2 సంక్షేమాధికారి బండి కోటి చలపతిరావు, కొండాపురం బిసి బాలుర వసతి గృహ సంక్షేమాధికారి ఎం.రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్లు హెచ్‌ఎం అబ్దుల్ అన్సారీ తెలిపారు. 74మంది విద్యార్థులకు సగం కంటే ఎక్కవ గా 40 మంది హాజరయ్యారు. పరీక్షల సమయంలో ఎటువంటి ప్రోత్సాహం తల్లిదండ్రుల నుంచి ఆశిస్తున్నామో వివరించారు. పిల్లల సమస్యలపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో వివరంగా చర్చించారు. కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ లక్ష్మిప్రసన్న, వైస్ చైర్మన్ హరికృష్ణ 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులు, పిడి సురేష్ పాల్గొన్నారు. ఆంగ్ల ఉపాధ్యాయులు దొరబాబు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మొహమ్మద్ యేజాజ్, ఆయమ్మ విజయమ్మకు ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు ధన్యవాదములు తెలియజేశారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

కావలిలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - కావలి
తూర్పురాయలసీమ నియోజకవర్గంలో పిడిఎఫ్ అభ్యర్థులు, టీచర్స్ నుండి పొక్కిరెడ్డి బాబురెడ్డి, పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర్లు రెడ్డిలను మొదటి ప్రాధాన్యతా ఓట్లు వేసి, గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు మూలం రమేష్ పిలుపునిచ్చారు. శనివారం కావలిలోని టీచర్లు, గ్రాడ్యుయేట్ ఓటర్లను నాయకుల బృందం వ్యక్తిగతంగా కలిసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులు, ప్రజా సేవకులుగా, అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. సిపిఎస్ రద్దుకోసం విజయవాడలో ఆందోళన చేసి అరెస్టులు కూడా అయ్యారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల అనేక సమస్యలపై జరిగిన ఉద్యమాలలో పోరాడారన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ వైసిపి ఎంఎల్‌సి ఎన్నికల కోసం చిత్తూరు జిల్లాలో అనేకమంది డిగ్రీలు లేనివారిని సైతం నిబంధనలకు విరుద్ధంగా అధికారులను ఒత్తిడి చేసి ఓటర్లుగా చేర్పించారన్నారు. తిరుపతి కొండమీద ఉన్న పిక్‌ప్యాకెటర్లరకు కూడా ఓట్లు కల్పించారన్నారు. 10వ తరగతి చదివిన వారిని కూడా చేర్పించారన్నారు. 7వేలమంది బోగస్ ఓట్లు నమోదు చేశారు. అనర్హులకు ఓట్లు కల్పించారన్నారు. ఎలాగైనా గెలవాలన్న ఆశతో ప్రకాశం జిల్లాలో కూడా ఒంగోలులో 10వ తరగతి చదివినవారిని సైతం ఓటర్లుగా నమోదు చేశారన్నారు. మేధావులు, టీచర్లు, గ్రాడ్యుయేట్లు పోరాటయోధులైన పిడిఎఫ్ అభ్యర్థులకు తమ మొదటి ప్రాధాన్యతా ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానని మూలం రమేష్ ఓటర్లను కోరారు. అనంతరం మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర శాసనమండలికి తూర్పు రాయలసీమ నియోజకవర్గానికి ప్రజాసంఘాలలో పనిచేసే వారందరూ పిడిఎఫ్ అభ్యర్థుల్ను గెలిపించాలని కోరారు. అధికారానికి రాకముందు సిపిఎస్‌ను రద్దు చేస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చి 3 సంవత్సరాలైనా జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టు కోలేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు పి.పెంచలయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, నాయకులు వై.కృష్ణమోహన్, జి.మధుసూధనరావు, ఎస్.కె.అమీర్ బాషా, బొగిశెట్టి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిడిఎఫ్ ఎన్నికల ప్రచార కమిటీ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలిసి పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న వారికి ఓటు వేయలని కోరారు. పిడిఎఫ్ నాయకులు మాట్లాడుతూ శాసన మండలిలో నిరుద్యోగ, చిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వెట్టి చాకిరి విధానం రద్దు కోసం, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగాల కోసం, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరణ కోసం పోరాటం చేస్తున్నది, పిడిఎఫ్ తరుపున గెలిచిన ఎంఎల్‌సిలు అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గ ఉద్యమాలకు అండగా నిలుస్తున్నది పిడిఎఫ్ తరుపున గెలిచిన ఎంఎల్‌సిలు మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, ఎంఎల్‌సి ఎన్నికల కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ ఎస్ డి వలి అహ్మద్, యుటిఎఫ్ మండల కార్యదర్శి సాధిక్, జెవివి నాయకులు వేము పెంచలయ్య, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, అల్తాఫ్ రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : 13వ తేదీ జరుగుతున్న శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డిని గెలిపించాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం గ్రామంలో ప్రజాసంఘాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆలూరు తిరుపాలు, ముత్యాల నాగయ్య, ముత్యాల.ఆదెయ్య, నక్కినేటి శ్రీనివాసులు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 13న జరగనున్న తూర్పురాయలసీమ శాసనమండలి ఎన్నికలలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లతో ఎంఎల్‌సి ఎన్నికలు ఓటింగ్ వేసే విధానం పోలింగ్ రోజు యాక్షన్ ప్లాన్ గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాదాల వెంకటకృష్ణ మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికలు ఒక ఆయుధంగా మలుచుకొని తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎంఎల్‌సి ఎన్నికలలో పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డితో 23మంది పోటీలో వెంకటేశ్వరరెడ్డికి 21వ నంబరు వచ్చిందని ఆయన పేరు ఎదురుగా వారు ఇచ్చిన పెన్‌తో ఒకటి నంబర్ వేయాలని, అలాగే ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డితో కలిసి 8 మంది పోటీ చేయగా ఆయనకు 6వ నెంబర్ రావడంతో ఆయన పేరు ఎదురుగా గడిలో ఒకటి వేయాలని తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికలు ఒక ఆయుధంగా మలుచుకొని వైసిపి అభ్యర్థులను డిపాజిట్ కూడా లేకుండా ఓడించే విధంగా మేధావులు ఆలోచించాలన్నారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికలు ఎంతో కీలకమైనవి ఈ శాసన మండలికి ఎంతోమంది మేధావులు మహానుభావులు ఉండే శాసనమండలిలో కూడా రకరకాల కేసులు విమర్శలకు లోనైన గ్యాంగులను శాసనమండలి కూడా పంపాలని ఒక పొలిటికల్ కలుషితమైన వాతావరణంలో ఇవాళ ఎన్నికలు జరగబోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికుల చట్టాలను మార్చేశారన్నారు. కాబట్టి ఈ విషయాన్ని గమనించి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు మేధావులు ఏకమై పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారికి పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శేషులు సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, ప్రజాసంఘాల నాయకులు డేవిడ్ రాజు, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎల్‌కె ప్రసాద్, యుటిఎఫ్ నాయకులు శివప్రసాద్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సీనియర్ నాయకులు మాదాల వెంకటకృష్ణ పేర్కొన్నారు. శనివారం సీతారామపురంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా విలేకరులతో మాట్లాడుతూ తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి అభ్యర్థులుగా గత 30, 40 ఏళ్లగా పోరాడే ఉద్యమకారులను ఓటర్లు ఎన్నుకుంటున్నారని, ప్రస్తుత ఎన్నికల్లో కూడా అదే తీరు కొనసాగుతుందన్నారు. అధికార పార్టీ యంత్రాంగం డబ్బు దొంగ ఓట్లతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్న వారిని నమ్మకుండా ప్రజల సమస్యలపై పోరాటం చేసే వ్యక్తుల పక్షాన నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పట్టభద్రుల హక్కులు పూర్తిగా అణచివేస్తూ తొక్కుతూ అధికార పార్టీ పాలన సాగిస్తుందని గత ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా ఈ నాలుగు సంవత్సరాల అధికారంలో మరింతగా ఉపాధ్యాయులు ఉద్యోగస్తుల నిరుద్యోగుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తుందన్నారు. 13వ తేదీన జరిగే ఎన్నికలు అధికార పార్టీకి చంపపెట్టుగా ఉండబోతుందని జోస్యం చెప్పారు. ఉపాధ్యాయ ఉద్యోగ పట్టభద్రులు అందరు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నారన్నారు. డబ్బు సంచులు మందు పంపిణీతో ఉపాధ్యాయ ఉద్యోగులను, నిరుద్యోగ పట్టభద్రులను కొనుగోలు చేస్తామని ధీమాతో అధికార పార్టీ నాయకులు ఉన్నా ఓటర్లందరూ పిడిఎఫ్ అభ్యర్థికే పట్టం కట్టాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. ప్రస్తుతం వ్యవస్థ ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నందున ఓటర్లందరూ పెద్దల సభలోనైనా సమస్యలపై మాట్లాడి వ్యవస్థకు ఉపయోగపడే వ్యక్తులను ఎన్నుకోవాలని కోరామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల, పట్టభద్రుల, నిరుద్యోగులపై కక్ష సాధింపు చర్యలను చేపట్టిందన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను గుర్తించి సరైన ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్య పాల్గొన్నారు.

యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నుండి యుటిఎఫ్ ఆధ్వర్యంలో పలు ఉద్యోగులు ఉపాధ్యాయులు ర్యాలీగా బయల్దేరి నినాదాలు చేస్తూ సత్రం సెంటర్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు లక్కు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సకాలంలో జీతాలు పెన్షనర్లకు పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఇప్పటివరకు రాజకీయ ప్రవేశం లేనటువంటి ఎంఎల్‌సి ఎన్నికల్లో డబ్బులు ఇచ్చి గెలవాలని తపన ఇవాళ చూస్తున్నామని తెలిపారు. ఆత్మకూరులో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది వైసిపి ప్రభుత్వం తెలిస్తే ఇవి ఏమీ పరిష్కారం కావన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించిన జిఒ విడుదల చేస్తే ఆ జిఒలో చర్చ జరిగే శాసనమండలికి సారాయి వ్యాపారస్తులు నిత్యం వ్యాపారాలు చేసే పోటీలో పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు డేవిడ్ రాజు, విశ్రాంతి ఉపాధ్యాయులు శ్రీరాములు, యుటిఎఫ్ నాయకులు గంగాధర్, శివయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఎం నాగేంద్ర, ఆత్మకూరు నాగయ్య, వాగాల శ్రీహరి, రాధమ్మ, నాయకులు నంద శీను, బాలాజీ, తదితరులున్నారు.

వైసిపిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఎంఎల్‌సి ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. టీచర్ ఎంఎల్‌సి పేరుతో లోకేష్ రాజ్ అనే వ్యక్తి సెల్ ఫోన్ నుంచి నారాయణ విద్యాసంస్థలో పనిచేసే ఉపాధ్యాయులకు, ఇతర ఉపాధ్యాయులకు రూ.5వేల చొప్పున ఫోన్ పే, జి పే అమౌంట్‌లో పడిందని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడ్డవారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చక్రధర్‌బాబును కోరారు.

పిడిఎఫ్ అభ్యర్థులకే జనసేన మద్దతు

ప్రజాశక్తి-కావలి
జనసేన పార్టీకి చెందిన ఎంఎల్‌సి ఓటర్లు తప్పనిసరిగా పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓట్లు వేసి గెలిపించాలని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ బలపరిచిన పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు ఓటువేయాలన్నారు. జిల్లాలో తనను జనసేన నాయకులను కలిసి పిడిఎఫ్‌కు నాదెండ్ల మనోహర్ జనసేన మద్దతు తెలిపారన్నారు. గత 2, 3 రోజుల నుండి కావలి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిని, నాయకులను కావలిలో పిడిఎఫ్ నాయకులు కూడా కలిసి విజ్ఞప్తి చేశారు. పవన్ కల్యాణ్ ఆశయాలకు దగ్గరగా ఉండే పిడిఎఫ్‌కు మద్దతుగా వైసిపి ప్రభుత్వానికి ధీటుగా నిలబడి పోరాడే సత్తా ఉన్న వాళ్లు జనసైనికులని తెలియజేశారు. తమ నాయకులు వెంకటసుబ్బయ్యను కావలిలో పిడిఎఫ్ నాయకులు కూడా కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పవన్ కల్యాణ్ ఆశయాలకు దగ్గరగా ఉండే పిడిఎఫ్‌కు మద్దతుగా జనసైనికులు పనిచేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటసుబ్బయ్య, రిషికేశ్, పొబ్బా సాయి, తదితర నాయకులున్నారు.

టిడిపి, పిడిఎఫ్ పరస్పర సహకారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



తూర్పు రాయలసీమ శాసన మండలి ఎన్నికలకు టిడిపి, పిడిఎఫ్ పరస్పర సహకారం కోసం శనివారం ఆత్మకూరు పట్టణంలోని టిడిపి నాయకులు పిడిఎఫ్, ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పరిధిలో టిడిపి, పిడిఎఫ్ ఒప్పందంలో భాగంగా ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపిని ఓడించే విధంగా కలిసి పని చేయాలని వారు చర్చించారు. అలాగే టిడిపి టీచర్స్ అభ్యర్థి పోటీలో లేని కారణంగా టిడిపి ఓట్లను పిడిఎఫ్ ఉపాధ్యాయ అభ్యర్థులకు వేయాలని ఓటర్లకు కార్యకర్తలకు తెలియజేయాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు డేవిడ్‌రాజు, షేక్ సంధాని, ఎం.నాగేంద్ర, విశ్రాంతి ఉపాధ్యాయులు శ్రీరాములు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ అధ్యక్షులు కేత విజయభాస్కర్ రెడ్డి, యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, నంద శీను, బాలాజీ, తదితరులున్నారు.

ముగిసిన ఎంఎల్‌సి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు
రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 13వ తేదీన జరగబోవు ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థుల ప్రచార పర్వం శనివారం సాయంత్రంతో ముగిసింది. శాసనమండలిలో ఏర్పడుతున్న ఖాళీలను భర్తీ చేసేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన నాటి నుంచి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ, పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులు ప్రచార పర్వాన్ని ప్రారంభించాయి. ఉపాధ్యాయ సంఘాలైన యుటిఎఫ్, ఎస్‌టియు వంటి సంఘాలు పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించి గెలుపు కోసం ప్రచార కార్యక్రమాల్లో కీలక భూమికను పోషించాయి. ఈ సంఘాలే కాకుండా ప్రజా సంఘాలు, సిపిఎం, సిఐటియు, డివైఎఫ్ఐ, ఐద్వా, విద్యార్థి సంఘం నాయకులు సైతం ప్రచారంలో తలమునకలైపోయాయి. వైసిపి బలపరిచిన ఎంఎల్‌సి అభ్యర్థులను ఓడించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని టిడిపి, ప్రజా సంఘాలు భావిస్తున్నాయి.అందులో భాగంగా టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థులు, వారికి మద్దతుగా ప్రచారం చేసే వారు మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి అభ్యర్థులకు వేయాలని, రెండవ ఓటు పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని ప్రచారంలో సరికొత్త వ్యూహ రచన చేసి ఆచరణ చేస్తున్నారు. అధికార పార్టీకి దూరంగా ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తన పోరాటం ఆగదంటూన్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థులకు మద్దతు ఇస్తారా.. లేక పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తారో అన్న సందేహం ప్రజల్లో నెలకొన్నది. కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుడు టిడిపిలో చేరేందుకు సిద్ధం అవుతున్నారని, ఈ నేపథ్యంలో టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపుకు సహకరిస్తారో ఫలితాలు వచ్చిన తరువాత తెలుస్తుంది. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రతినెలా మొదటి తేదీన వేతనాలు అందజేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమౌతుంది. పాదయాత్రలు చేసే సమయంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చేసిన హామీలు అమలు చేయడంలో విఫలం కావడం , పిఆర్‌సి అమలు చేయడంలో అన్యాయం జరిగిందంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తమ ఆగ్రహాన్ని ఎంఎల్‌సి ఎన్నికల్లో తమ ఓట్లతో తగిన గుణపాఠం చెబుతారో వేచి చూడాల్సి ఉంది.

వీక్షణం

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.1414/2012
O.S.No.26/2002
పసుపులేటి లక్ష్మి ప్రసూన్న ... పిటిషనర్
వర్సెస్
పసుపులేటి కొండయ్య వలి & వగైరా ...రెస్పాండెంట్స్
టు,
ఎం.వి. పాండురంగారావు, తండ్రి క్రిష్ణయ్య,
డోర్ నెంబర్ 58-4-11/2, పుల్లారావు బజారు, అచ్చుమ్మ వీధి, పడమట, విజయవాడ, కృష్ణ జిల్లా.
పై నెంబర్ పిటీషన్‌లో మీరు ప్రతివాది అయిన మీరు పై కోర్టు నుండి అనేక సార్లు పిటీషన్ నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి,పై నెంబర్ పిటీషన్ ను **తేది:16-03-2023 కి** వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ: 16-03-2023
ఇట్లు
చిడిపోతు హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

In the court of the Principal Junior Civil Judge, Kovur
I.A.No.150/2023
O.S.No.69/2017
R.T.Ravi, son of **Ramakrishnaiah**
15-471,Venkataramapuram, Nellore City, S.P.S.R.Nellore District ...Petitioner
Vs
Katakuta Venkata Subbamma,
wife of **Srinivasulu,** Damavaram Village, Dagadarthi Mandal, S.P.S.R.Nellore District ...Respondent
నోటీసు
పై పిటిషనరు / వాది పై దావా O.S.No.69/2017 లో ప్రతివాది అయిన **కాటకూట శ్రీనివాసులు** చనిపోయినందున ఆయన వారసురాలుగా పైన కనపరచిన రెస్పాండెంట్ ను దావాలో ప్రతివాదిగా చేర్చమని పిటిషన్ వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమి టేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో పై తెలిపిన రెస్పాండెంట్ నోటీసు నిమిత్తం **తే16-03-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
ఎన్.మహదేవ శాస్త్రి, బి.కాం., బి.ఎల్.,
షమీర్ షేక్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In the court of the Principal Junior Civil Judge, Kovur
I.A.No.95/2023
O.S.No.72/2017
Sunkara Hari Rangarao,
son of **Radhakrishnaiah,**
Kishkindapalem Village, Kolluru Mandal, Guntur District ...Petitioner
Vs
1.**Surapaneni Venkaiah,** son of **Masthanamma**
2.**Maddena Rathnamma,** wife of **Venkatramaiah**
3.**Maddena Venkaiah,** son of **Venkataramaiah**
1 to 3 Respondants Residence at Damavaram Village, Dagdarthi Mandal, S.P.S.R.Nellore District. ...Respondents
నోటీసు
పై పిటిషనరు / వాది పై దావా O.S.No.72/2017 లో 2వ ప్రతివాది అయిన **సూరపనేని మస్తానమ్మ** చనిపోయినందున ఆయన వారసులుగా పైకనపరచిన 1వ రెస్పాండెంట్ ను దావాలో ప్రతివాదిగా చేర్చమని పిటిషన్ వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమి టేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో పై తెలిపిన **2 మరియు 3 రెస్పాండెంట్లు** నోటీసు నిమిత్తం **తే16-03-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
ఎన్.మహదేవ శాస్త్రి, బి.కాం., బి.ఎల్.,
షమీర్ షేక్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In the court of the Principal Junior Civil Judge, Kovur
I.A.No.34/2023
O.S.No.46/2017
Ravi Ananda Kishore, son of **Rammohanarao**
15-471, Venkataramapuram,
Nellore City,S.P.S.R.Nellore District ...Petitioner
Vs
1.**Koyi Chenchamma,** wife of **Venkata Subbaiah**
2.**Koyi Ramanamma,** Daughter of **Venkata Subbaiah**
3.**Koyi Devasenamma,** Daughter of **Venkata Subbaiah**
4.**Makkena Ramaiah,** son of **Venkaiah**
5.**Makkena Venkateswarlu,** son of **Ramanaiah**
6.**Konam Seetharamma,** wife of **Venkata Seshaiah**
7.**Konam Srinivasulu,** son of **Venkata seshaiah**
8.**Tammineni Subbaramaiah,** son of **Kotaiah**
9.**Poka Subbarayudu,** son of **Subbaramaiah**
10.**Tammineni Koteswararao,** son of **Seshaiah**
11.**Tammineni Kantamma,** Daughter of **Seshaiah**
12.**Tammineni Sugunamma,** son of **Seshaiah**
1 to 12 Respondants Residence at Damavaram Village, Dagadarthi Mandal,
S.P.S.R.Nellore District. ...Respondents
నోటీసు
పై పిటిషనరు / వాది పై దావా O.S.No.46/2017 లో 2వ ప్రతివాది అయిన **కోయి వెంకట సుబ్బయ్య** చనిపోయినందున ఆయన వారసులుగా పై కనపరచిన రెస్పాండెంట్స్ 1, 2, 3 వారలను దావాలో ప్రతివాదులుగా చేర్చమని పిటిషన్ వేయ నందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమి టేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో పై తెలిపిన **2, 3 మరియు 5,6,7 రెస్పాండెంట్లు** నోటీసు నిమిత్తం **తే16-03- 2023దికి** వాయిదా వేసియు న్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
ఎన్.మహదేవ శాస్త్రి, బి.కాం., బి.ఎల్.,
షమీర్ షేక్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In the court of the Principal Junior Civil Judge, Kovur
I.A.No.83/2023
O.S.No.66/2017
Avinash Ravi, son of **R.T.Ravi,**
15-471,Venkataramapuram, Nellore City,
S.P.S.R.Nellore District ...Petitioner
Vs
1.**Palla Venkamma,** wife of **Ramanaiah**
2.**Palla Suresh,** son of **Ramanaiah**
3.**Palla Venkateswarlu,** son of **Ramanaiah**
4.**Palla Padma,** Daughter of **Ramanaiah**
5.**Palla Subhashini,** Daughter of **Ramanaiah**
6.**Veerepalli Venkaiah,** son of **Rangaiah**
7.**Veerepalli Venkateswarlu,** son of **Rangaiah**
8.**Veerepalli Sudhakar,** son of **Rangaiah**
9.**Palla Venkateswarlu,** son of **Venkataswamy**
10.**Surapaneni Sarojanamma,** wife of **Thotaiah**
11.**Dammulapati Vijayalakshmi,** wife of **Rajasekhar**
12.**Vinjam Ramanaidu,** son of **Yanadinaidu**
13.**Thummala Venkatasubbaiah,** son of **Naraiah**
14..**Puli Nageswararao,** son of **Seshaiah**
15.**Palla Bhagyamma,** wife of **Peda Pullaiah**
16.**Challa Ramaiah,** son of **China Venkaiah**
17.**Jilumudi Venkateswarlureddy,** son of **Venkatasubbareddy**
1 to 17 Respondants Residence at Damavaram Village,Dagadarthi Mandal,
S.P.S.R.Nellore District. ...Respondents
నోటీసు
పై పిటిషనరు / వాది పై దావా O.S.No.66/2017 లో 7వ ప్రతివాది అయిన **పల్లా రమణయ్య** చనిపోయినందున ఆయన వారసులుగా పైకనపరచిన రెస్పాండెంట్స్ 1,2,3,4,5 వారలను దావాలో ప్రతివాదులుగా చేర్చమని పిటిషన్ వేయ నందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమి టేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో పై తెలిపిన **1, 2, 3, 4, 5 మరియు 8, 11, 12, 13, 15 రెస్పాండెంట్లు** నోటీసు నిమిత్తం **తే16-03-2023దికి** వాయిదా వేసియు న్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
ఎన్.మహదేవ శాస్త్రి, బి.కాం., బి.ఎల్.,
షమీర్ షేక్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In the court of the Principal Junior Civil Judge, Kovur
I.A.No.42/2023
O.S.No.50/2017
Ravi Madhavi, wife of **Ananda Kishore,**
15-471,Venkataramapuram, Nellore City,
S.P.S.R.Nellore District ...Petitioner
Vs
1.**Palla Padmamma,** wife of **Venkaiah**
2.**Palla Mallikarjuna,** son of **Venkaiah**
3. **Palla Venkaiah,** son of **Yerraiah**
4.**Jajula Seshamma,** wife of **Ramanaiah**
5.**Gollapudi Venkatakrishnareddy,** son of **Balireddy**
6.**Jilumudi Venkamma,** wife of **Subbaramireddy**
7.**Palla Ravi,** son of **Jayaramaiah**
8.**Bontha Srinivasulu,** son of **Gopalaiah**
9.**Bontha Sudheer,** son of **Gopalaiah**
10.**Surapaneni Jyothi,** wife of **Srinivasulu**
11.**Surapaneni Ajay,** son of **Srinivasulu**
12.**Surapaneni Abhilash,** son of **Srinivasulu**
1 to 12 Respondants Residence at Damavaram Village, Dagadarthi Mandal,
S.P.S.R.Nellore District. ...Respondents
నోటీసు
పై పిటిషనరు / వాది పై దావా O.S.No.50/2017 లో 3వ ప్రతివాది అయిన **పల్లా వెంకయ్య** చనిపోయినందున ఆయన వారసులుగా పై కనపరచిన రెస్పాండెంట్స్ 1, 2 వారలను దావాలో ప్రతివాదులుగా చేర్చమని పిటిషన్ వేయ నందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమి టేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో పై తెలిపిన **1,2 మరియు 4,9 రెస్పాండెంట్లు** నోటీసు నిమిత్తం **తే16-03-2023దికి** వాయిదా వేసియు న్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడలకేసు మీపరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
ఎన్.మహదేవ శాస్త్రి, బి.కాం., బి.ఎల్.,
షమీర్ షేక్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In the court of the Principal Junior Civil Judge, Kovur
I.A.No.76/2023
O.S.No.46/2017
Ravi Ananda Kishore
son of **Rammohanarao**
15-471,Venkataramapuram,
Nellore City,S.P.S.R.Nellore District ... Petitioner
Vs
1.**Kommi Sujatamma,** wife of **Venkaiah**
2.**Kommi Srinivasulu,** son of **Venkaiah**
3.**Kommi Lakshmi Narayana,** son of **Venkaiah**
4.**Makkena Ramaiah,** son of **Venkaiah**
5.**Makkena Venkateswarlu,** son of **Ramanaiah**
6.**Konam Seetharamma,** wife of **venkata seshaiah**
7.**Konam Srinivasulu,** son of **Venkata seshaiah**
8.**Tammineni Subbaramaiah,** son of **kotaiah**
9.**Poka Subbarayudu,** son of **subbaramaiah**
10.**Tammineni Koteswararao,** son of **Seshaiah**
11.**Tammineni Kantamma,** Daughter of **Seshaiah**
12.**Tammineni Sugunamma,** son of **Seshaiah**
1 to 12 Respondants Residence at Damavaram Village, Dagadarthi Mandal,
S.P.S.R.Nellore District. ...Respondents
నోటీసు
పై పిటిషనరు / వాది పై దావా O.S.No.46/2017 లో **9వ ప్రతివాది** అయిన **కొమ్మి వెంకయ్య** చనిపోయినందున ఆయన వారసులుగా పై కనపరచిన రెస్పాండెంట్స్ 1, 2, 3 వారలను దావాలో ప్రతివాదులుగా చేర్చమని పిటిషన్ వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమి టేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో పై తెలిపిన **2, 3 మరియు 5, 6, 7 రెస్పాండెంట్లు** నోటీసు నిమిత్తం **తే16-03-2023దికి** వాయిదా వేసియు న్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
ఎన్.మహదేవ శాస్త్రి, బి.కాం., బి.ఎల్.,
షమీర్ షేక్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In the court of the Principal Junior Civil Judge, Kovur
I.A.No.77/2023
O.S.No.46/2017
Ravi Ananda Kishore, son of **Rammohanarao,**
15-471, Venkataramapuram, Nellore City,
S.P.S.R.Nellore District ... Petitioner
Vs
1. **Vunnam Vanamma,** wife of **Venkaiah**
2.**Vunnam Venkateswarlu,** son of **Venkaiah**
3.**Vunnam Janardhan,** son of **Venkaiah**
4.**Makkena Ramaiah,** son of **Venkaiah**
5.**Makkena Venkateswarlu,** son of **Ramanaiah**
6.**Konam Seetharamma,** wife of **Venkata seshaiah**
7.**Konam Srinivasulu,** son of **Venkata seshaiah**
8.**Tammineni Subbaramaiah,** son of **Kotaiah**
9.**Poka Subbarayudu,** son of **Subbaramaiah**
10.**Tammineni Koteswararao,** son of **Seshaiah**
11.**Tammineni Kantamma,** Daughter of **Seshaiah**
12.**Tammineni Sugunamma,** son of **Seshaiah**
1 to 12 Respondants Residence at Damavaram Village,Dagadarthi Mandal,
S.P.S.R.Nellore District. ...Respondents
నోటీసు
పై పిటిషనరు / వాది పై దావా O.S.No.46/2017 లో **1వ ప్రతివాది** అయిన **వున్నం వెంకయ్య** చనిపోయినందున ఆయన వారసులుగా పై కనపరచిన రెస్పాండెంట్స్ 1, 2, 3 వారలను దావాలో ప్రతివాదులుగా చేర్చమని పిటిషన్ వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమి టేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో పై తెలిపిన **2, 3 మరియు 5, 6, 7 రెస్పాండెంట్లు** నోటీసు నిమిత్తం **తే16-03-2023దికి** వాయిదా వేసియు న్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
ఎన్.మహదేవ శాస్త్రి, బి.కాం., బి.ఎల్.,
షమీర్ షేక్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాదులు, నెల్లూరు.